www.eenadupratibha.net

# BOARD OF SECONDARY EDUCATION (AP)

## SUMMATIVE ASSESSMENT – II

## TENTH CLASS TELUGU MODEL PAPER

## PAPER - II

| సమయం: 2 గం.45 ని. | పార్టు – A & B | గరిష్ఠ మార్కులు: 40 |
|---|---|---|

సూచనలు: i) మొదటి 15 నిమిషాలు ప్రశ్నపత్రం చదువుకోవడానికి, మిగతా 2.30 గంటలు జవాబులు రాయడానికి సమయం కేటాయించారు.

ii) పార్టు - A ప్రశ్నలకు జవాబుపత్రంలో సమాధానాలు రాయాలి.

iii) పార్టు - B ప్రశ్నలకు అదే జవాబుపత్రంలో జవాబులు రాసి, జవాబు పత్రానికి జతచేసి ఇన్విజిలేటర్‌కు ఇవ్వాలి.

| సమయం: 2 గంటలు | పార్టు – A | గరిష్ఠ మార్కులు: 30 |
|---|---|---|

**I. అవగాహన – ప్రతిస్పందన** **12 మార్కులు**

**1.** కింది పద్యాల్లో ఒకదానికి ప్రతిపదార్థం రాయండి. $1 \times 4 = 4$

అ) కబంధుడు సూచించిన మార్గంలో ప్రయాణిస్తూ పంపా సరస్సు చేరుకున్నారు రామలక్ష్మణులు.

ఆ) రామలక్ష్మణులు క్రౌంచారణ్యంలో కబంధుని సంహరించారు.

ఇ) పంపా సరస్సు తీరాన శబరి ఆశ్రమానికి రామలక్ష్మణులు వెళ్లారు.

ఈ) కబంధుని శరీరాన్ని అగ్నికి ఆహుతి చేశారు.

★ కింది పద్యాల్లో ఒకదాన్ని పాదభంగం లేకుండా పూరించి భావం రాయండి. $4 \times 1 = 4$

అన్ని దానములను అన్నదానమె గొప్ప
కన్నవారి కంటె ఘనులు లేరు
ఎన్న గురువు కంటె ఎక్కువ లేరయా
విశ్వదాభిరామ వినురవేమ

**2.** భూమి మీద ఘనులు ఎవరు?

**3.** ఎవరి కంటే గొప్పవారు భూమి మీద లేరు?

**4.** ఈ పద్యాన్ని బట్టి మీరేం గ్రహించారు?

**5.** పై పద్యం ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి.

★ కింది అపరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. $4 \times \frac{1}{2} = 2$

ఒక జాతిని ఆయుధంతో మాత్రమే జయించడం అసాధ్యం. విజేతలంతా పరాజితుల సంస్కృతి మీద దండెత్తుతారు. అయితే భారతీయ నాగరికత మీద, సంస్కృతి మీద ఆంగ్లేయులు వేసినంతటి ప్రభావం మరే విజేతా వేయలేదు. విజేతలైన ఆంగ్లేయులకు భారత సమాజాన్నీ, భారతీయ జీవనాన్ని గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఏర్పడింది. అందుకే భారతీయ సంస్కృతి, నాగరికత మీద తమ ప్రభావాన్ని చూపించడానికి సాహిత్యమే ఉత్తమ సాధనమని వారు గ్రహించారు. తమ సాహిత్యాన్ని మనం కోరకనే అందించారు.

ప్రశ్నలు:

6. భారతీయ నాగరికత, సంస్కృతి మీద ఎవరి ప్రభావం ఎక్కువగా ఉంది?

7. పరాజితుల సంస్కృతిపై దండెత్తేది ఎవరు?

8. ఆంగ్లేయులు మనం కోరకుండానే వారి సాహిత్యం అందించడానికి కారణం ఏమిటి?

9. పై పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి.

★ **కింది పుస్తక సమీక్ష చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** $4 \times \frac{1}{2} = 2$

కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ సరిహద్దులోని కొంత భాగమే 'మొరసునాడు'. ఈ ప్రాంత ప్రజల భాషనూ, ఆలోచనలు మొత్తంగా బతుకు చిత్రాన్నంతా కథల రూపంలో కళ్లకు కట్టే పుస్తకం **రాగెన్నుల రాజ్యం**. ఇందులో పదిహేను కథలున్నాయి. అన్నీ అక్కడి మాండలికంతో గుబాళించేవే! ఈ కథలన్నీ బతుకు చిత్రాలను చూపించేవే! అందుకే ఈ కథలన్నీ గుండెకు హత్తుకునేలా ఉంటాయి.

ప్రశ్నలు:

10. ఏ కథలు బతుకు చిత్రాలను చూపిస్తున్నాయి?

11. 'రాగెన్నుల రాజ్యం' కథా సంపుటిలో ఎన్ని కథలున్నాయి?

12. మొరసునాడు ప్రజల బతుకు చిత్రాన్ని కళ్లకు కట్టే కథా సంపుటి ఏది?

13. పై పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి.

## II. వ్యక్తీకరణ – సృజనాత్మకత 18 మార్కులు

**కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.** $2 \times 2 = 4$

14. మారీచుని పాత్ర స్వభావం రాయండి.

15. 'అమ్మా! నీకు భద్రమగుగాక. వనదేవతలు నిన్ను రక్షింతురుగాక!' అని సీతాదేవితో పలికిన లక్ష్మణుడి మాటలను బట్టి మీరేం గ్రహించారు?

**కింది ప్రశ్నల్లో ఒకదానికి పది లేదా పన్నెండు వాక్యాల్లో సమాధానాలు రాయండి.** $1 \times 4 = 4$

16. సీతాపహరణం గురించి రాయండి.

**(లేదా)**

శ్రీరామ, సుగ్రీవులకు మైత్రి ఎలా ఏర్పడింది? వారి స్నేహబంధం గురించి వివరించండి.

**కిందివాటిలో రెండు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** $2 \times 5 = 10$

17. మహిళల పట్ల చూపుతున్న వివక్షను, వారిమీద జరుగుతున్న దాడులను ఖండిస్తూ మహిళలందరూ ధైర్యంతో మెలగాలని తెలియజేసేలా ఒక కరపత్రం తయారుచేయండి.

**(లేదా)**

పేదలకు దానం చేయడం వల్ల పొందే మేలును గురించి తెలుపుతూ మీ మిత్రుడికి లేఖ రాయండి.

18. 'గోరంత దీపాలు' కథానికలో 'విద్యాలయం' ఆవరణ ఎలా ఉందో చదివారు కదా! అలాగే మీ పాఠశాల గురించి వర్ణించి రాయండి.

**(లేదా)**

'మాతృభావన' పాఠం ఆధారంగా స్త్రీల పట్ల మనం ఎలా ప్రవర్తించాలో మన బాధ్యతలు ఏమిటో తెలిసేలా అయిదేసి నినాదాలు – సూక్తులు రాయండి.

సమయం: 30 నిమిషాలు | పార్టు – A | గరిష్ఠ మార్కులు: 10

**III. భాషాంశాలు**

**కింది ప్రశ్నలకు సరైన సమాధానాన్ని వాటికి ఎదురుగా ఉన్న బ్రాకెట్లలో A, B, C, D లతో పెద్ద అక్షరాన్ని గుర్తించండి.**

**$20 \times \frac{1}{2} = 10$**

**19.** 'పరధనాపహరణం కంటే దిరియుటమంచిది' **(ఆధునిక వచనాన్ని గుర్తించండి)** ( )

A) పరధనాపహరణం కంటే దిరియుట మంచిది

B) ఇతరుల ధనం దొంగతనం చేయడం కంటే ముష్టెత్తికోవడం మంచిది

C) మన ధనాన్ని దొంగిలించడం మంచిదికాదు

D) ముష్టెత్తుకోవడం అన్ని విధాలా శ్రేయస్కరం

**20.** 'అనృతమాడుట కంటె మౌనము మేలు' **(ఆధునిక వచనాన్ని గుర్తించండి)** ( )

A) అబద్ధం ఆడరాదు

B) నిజం చెప్పడం కంటే మౌనం మేలు

C) అబద్ధం ఆడటం కంటే మౌనం మేలు

D) నిజం చెప్పకూడదు

**21.** 'స్త్రీ సమాజం మాకు గొప్ప ప్రేరణ ఇచ్చింది' **(కర్మణి వాక్యం గుర్తించండి)** ( )

A) స్త్రీల సమాజమే మాకు గొప్ప ప్రేరణ ఇవ్వబడింది.

B) స్త్రీల యొక్క సమాజం మాకు గొప్ప ప్రేరణ ఇచ్చింది.

C) స్త్రీ సమాజం చేత మాకు గొప్ప ప్రేరణ ఇవ్వలేదు.

D) స్త్రీ సమాజం చేత మాకు గొప్ప ప్రేరణ ఇవ్వబడింది.

**22.** 'ఎలుక చేత వంటకము భక్షింపబడింది' **(కర్తరి వాక్యాన్ని గుర్తించండి)** ( )

A) ఎలుక చేత వంటకము భక్షించెను

B) ఎలుక వంటకమును భక్షించలేదు

C) ఎలుక వంటకము భక్షించాలి

D) ఎలుక వంటకమును భక్షించెను

**23.** 'సుందరకాండ చదువు' అని నాకు ఉపాధ్యాయుడు చెప్పాడు **(పరోక్ష కథనాన్ని గుర్తించండి.)** ( )

A) సుందరకాండ చదువు అని నాకు ఉపాధ్యాయుడు చెప్పాడు

B) సుందరకాండ చదవమని నాకు ఉపాధ్యాయుడు చెప్పాడు

C) 'సుందకాండ చదవమని నాకు ఉపాధ్యాయుడు' చెప్పాడు

D) నువ్వు సుందరకాండ చదువు అని నాకు ఉపాధ్యాయుడు చెప్పాడు

**24.** ప్రజ్ఞ పద్యాలు బాగా పాడిందని అందరూ అన్నారు **(ప్రత్యక్ష కథనాన్ని గుర్తించండి)** ( )

A) 'ప్రజ్ఞ పద్యాలు బాగా పాడింది' అని అందరూ అన్నారు.

B) 'ప్రజ్ఞ పద్యాలు బాగా పాడలేదు' అని అందరూ అన్నారు.

C) 'ప్రజ్ఞ పద్యాలు బాగా పాడదు' అని అందరూ అన్నారు.

D) ప్రజ్ఞ పద్యాలు పాడింది బాగా అని అందరూ అన్నారు.

**25.** 'వాడు రేపు రావచ్చు' **(వ్యతిరేకార్థక వాక్యాన్ని గుర్తించండి)** ( )

A) వాడు రేపు వస్తాడు

B) వాడు రేపు రాక పోవచ్చు

C) వాడు రేపు వచ్చాడు

D) వాడు రేపు వస్తున్నాడు

**26.** 'మాధురి తోటకు వెళ్ళి, పూలు కోసింది' **(ఏ వాక్యమో గుర్తించండి)** ( )

A) సామాన్యవాక్యం B) సంయుక్తవాక్యం C) సంశ్లిష్టవాక్యం D) మహావాక్యం

**27.** అంబేడ్కర్ మేధావి, తత్వవేత్త **(ఏ వాక్యమో గుర్తించండి)** ( )

A) సామాన్య వాక్యం B) మహావాక్యం C) సంశ్లిష్టవాక్యం D) సంయుక్తవాక్యం

**28.** 'భూతకాలిక అసమాపక క్రియ' కు ఏమని పేరు? ( )

A) క్త్వార్థం B) శత్రర్థం C) అప్యర్థం D) చేదర్థం

**29.** 'దయచేసి నన్ను కాపాడండి' **(ఇది ఏ అర్థక వాక్యం)** ( )

A) ఆశీరర్థక B) ప్రార్థనార్థక C) అనుమత్యర్థక D) విధ్యర్థక

**30.** కిందివాటిలో సరైన 'నిశ్చయార్థకాన్ని' గుర్తించండి. ( )

A) వారు వెళ్లండి B) నీకు శుభం కలగాలి

C) నేను తప్పక వస్తాను D) నేను రాను

**31.** 'ఉష బాగా పరిగెత్తగలదు'. ఇది ఏ రకమైన వాక్యం? ( )

A) ఆశీరర్థక వాక్యం B) విధ్యర్థక వాక్యం

C) ప్రశ్నార్థక వాక్యం D) సామర్థ్యార్థక వాక్యం

**32.** 'బాగా చదివినా మార్కులు రాలేదు' ఇది ఏ అర్థక వాక్యం? ( )

A) చేదర్థక వాక్యం B) విధ్యర్థక వాక్యం

C) అప్యర్థక వాక్యం D) ఆశ్చర్యార్థక వాక్యం

**కింది జాతీయాలను ఏ సందర్భంలో ఉపయోగిస్తారో రాయండి.**

**33.** మిన్నందుకోవడం ..................

....................

**34.** కలుపు తీయడం ......................

......................

**35.** గుండెలు బరువెక్కడం ........................

.....................

**కింది పదాలతో వాక్య ప్రయోగం చేయండి.**

**36.** కష్టఫలం ..........................

........................

**37.** శ్రద్ధాసక్తులు .....................

.........................

**38.** కళవళపడటం .................

................

**రచయిత: కె. లీలా కుమార్**

www.eenadupratibha.net
www.eenadupratibha.net